## పాఠం 12

# యూదాతో దేవుని వివాదము

## (హోషేయ 12)

హోషేయ 12లో ప్రవక్త యాకోబు సాహసాలను ఇశ్రాయేలు అనుభవముతో పోలుస్తున్నాడు. ఇలా చేయడం ద్వారా తన శ్రోతలను ఆకట్టుకునేందుకు అతడు యత్నించి యుండవచ్చు. అలాగే, వారికి చరిత్రను గుర్తు చేయడం ద్వారా "మనం యాకోబు నుండి వచ్చిన వారము కాబట్టి దేవుని ప్రజలముగా మనం ఆశీర్వదించబడ్డాము, ఇంకనూ నమ్మకముగా దేవుని సేవించాలి" అని చెప్తున్నాడు. ఏదేమైనా, దేవునికి విధేయులవడంలో దేశం తప్పిపోయింది కాబట్టి ఆయన నుండి నాశనాన్ని ఎదురుచూడలి అని హోషేయ సూచిస్తున్నాడు.

### అష్షూరుతో కలిసికొన్న ఎఫ్రాయిము దేశము (12:1)

> 1ఎఫ్రాయిము గాలిని మేయుచున్నాడు; తూర్పు గాలిని వెంటాడుచున్నాడు; మానక దినమెల్ల అబద్ధమాడుచు, బలత్కారము చేయుచున్నాడు; జనులు అష్షూరీయులతో సంధి చేసెదరు, ఐగుప్తునకు తైలము పంపించెదరు.

హోషేయ 11వ అధ్యాయపు చివరి వచనం హెబ్రీ గ్రంథంలో 12వ అధ్యాయపు మొదటి వచనముగా ఉంది. ఈ అధ్యాయాల విభజన, "ఎఫ్రాయిము గాలిని మేయుచున్నాడు, తూర్పు గాలిని వెంటాడుచున్నాడు ..." (12:1). అని చెప్పడం ద్వారా ఇంతకు ముందు చెప్పిన ఇశ్రాయేలు దేశపు నాశనము "అబద్ధములు" "మోసక్రియలతో" ఆవరించడమును బలపరస్తుంది. బహుశా గాలిని వెంటాడడం అంటే అందులో అబద్ధములు, మోసక్రియలు ఉండియుండవచ్చు.

ఇశ్రాయేలు "అబద్ధములు, మోసక్రియలతో అధికమై" అన్యదేశములతో సంధి చేసుకుని గాలిని వెంటాడుతుంది. దేశము "అష్షూరుతో సంధి" చేసుకొని ఐగుప్తునకు తైలము పంపిస్తుంది. (చూడండి 2 రాజులు 17:3–6 ఇక్కడ ఇశ్రాయేలు ద్వంద్వవైఖరి కనబడుతుంది.)[1] అన్యదేశములతో సంధి కోసం ఇశ్రాయేలు ప్రయత్నించడం అనేది గాలిని వెంటాడడం వంటిది. ఇశ్రాయేలు గాలిని వెంటాడడం అన్న దానిని పాల్ టి. బట్లర్, ఇశ్రాయేలు విలువలేని దాన్ని వెంటాడడముగా చెప్తున్నాడు, "తద్వారా దేశము తన స్వనాశనాన్ని కొని తెచ్చుకుంది."[2]

### యూదా, పరిశోధనలోనున్న దేశము (12:2–6)

#### దేవుని చేత నేరారోపణ చేయబడిన దేశము (12:2)

> 2యూదావారి మీద యెహోవాకు వ్యాజ్యెము పుట్టెను; యాకోబు సంతతివారి ప్రవర్తనను

బట్టి ఆయనను వారిని శిక్షించును, వారి క్రియలను బట్టి వారికి ప్రతికారము చేయును.

దేవుడు ఇశ్రాయేలు మీద వ్యాజ్యెమాడినట్టే (4:1), ఆయన "యూదా మీదను వ్యాజ్యెమాడుతున్నాడు" (12:2). మరోవిధంగా చెప్పాలంటే ఆయన ఉత్తర రాజ్యం అలాగే దక్షిణ రాజ్యం[3] మీద నేరారోపణ చేస్తున్నాడు. 12:2 ప్రకారం, ఈ వ్యాజ్యెము విచారించబడి తీర్పు కూడా చెప్పబడింది, వారి "క్రియలను" బట్టి యూదా, అలాగే యకోబు సంతతివారు (ఉత్తర, దక్షిణ రాజ్యాలవారు[4]) శిక్షించబడి, ప్రతీకారము చేయబడతారు. వారు విత్తిన దానిని కోయనున్నారు!

## వైరము మరియు పోరాటము గల దేశము (12:3–6)

[3]తల్లి గర్భమందు యాకోబు తన సహోదరుని మడిమెను పట్టుకొనెను, మగసిరి కలవాడై అతడు దేవునితో పోరాడెను. [4]అతడు దూతతో పోరాడి జయమొందెను, అతడు కన్నీరు విడచి అతని బతిమాలెను బేతేలులో ఆయన అతనికి ప్రత్యక్షమాయెను, అక్కడ ఆయన మనతో మాటలాడెను; [5]యెహోవా అని, సైన్యములకధిపతియగు యెహోవా అని, ఆయనకు జ్ఞాపకార్థనామము.

2వ వచనంలో "యాకోబు" అన్న పేరు వాడబడడం తరువాత వచనాల్లో అతనిని ఇశ్రాయేలునకు మాదిరిగా (లేదా "ఉపమానముగా"; చూడండి 12:10) చూపేందుకే.[5] మొదటిగా, అతడు తల్లి గర్భమందు ఉన్నప్పుడు తన సహోదరుని మడిమెను పట్టుకొన్నాడు కాబట్టి అతడు ఇద్దరిలోనూ గొప్పవానిగా చూపబడ్డాడు (12:3; ఆదికాండము 25:25, 26). తరువాత అతడు దేవున్ని బేతేలులో ("దేవుని ఇల్లు," ఆదికాండము 28:10–15) కలుసుకున్నాడు. ఇక్కడ ప్రవక్త ఇలా చెప్తున్నాడు, "అక్కడ ఆయన [దేవుడు] మనతో మాట లాడెను" (12:4), అనగా యాకోబు సంతతివారైన ఇశ్రాయేలుతో దేవుడు మాట్లాడాడు.[6] తరువాతదిగా, అతడు దూతతో పోరాడిన తరువాత అతడు దేవుని నుండి ఆశీర్వాదం పొందుకున్నాడు (ఆదికాండము 32:24–28). దీన్ని బట్టి ఇశ్రాయేలీయులు ఇలా అనుకొని యుంటారు, "దేవుడు మా దేవుడే మేమాయన ప్రజలము. యాకోబును బట్టి మేమాయన సంతతి. మా పితరుడు యాకోబు దేవున్ని కనుగొని ఆయన చేత ఆశీర్వాదింపబడ్డాడు అలాగే మేము ఆయన చేత ఆశీర్వాదింపబడుతాము."

అంతేగాకుండా, యాకోబునకు చేయబడిన వాగ్దానాలు, ఆయన సంతతికియ్యబడిన ఆశీర్వాదాలు స్థిరములు: ఎందుకంటే, దేవుడు "యెహోవా ఆయన సైనములకు అధిపతియగు యెహోవా" (12:5), దేవుడు ఎటువంటి వాడో, ఆయన స్వభావం ఏమిటో ఆయన పేరులోనే కనబడుతుంది, ఆయన నామ ఉచ్చరణే ఆయన వాక్కునకు సంచకరువైయున్నాడు.

[6]కాబట్టి నీవు నీ దేవుని తట్టు తిరుగవలెను; కనికరమును, న్యాయమును అనుసరించుచు ఎడతెగక నీ దేవుని యందు నమ్మికయుంచుము.

ఇశ్రాయేలు, తన పితరుడైన యాకోబు నుండి దేవునితో సన్నిహిత సంబంధం కలిగియుండిరి కాబట్టి ఇశ్రాయేలు పశ్చాత్తాపపడాలని ప్రవక్త కోరుతున్నాడు. నిజమైన పశ్చాత్తాపంలో కనికరము (*chesed*, "నిబంధనా ప్రేమ"), మరియు న్యాయము (*mish-*

*pat*, "మానవ హక్కుల విచక్షణ"), అలాగే "తెగక దేవుని యందు నమ్మిక" ఉంటుంది (12:6). వారు దేవునియందు నమ్మకముగా ఉండగా వారు ఆయన మీదనే ఆధారపడాలి.[7] ఈ వచనం మీకా 6:8నకు సారూప్యముగా ఉంటుంది: "న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు?"[8]

## పాప క్రియలలో దోషిగా నున్న దేశము: ఎఫ్రాయిము (12:7-14)

### దేశము యొక్క దురాశ మరియు అవినీతి (12:7, 8)

> [7]ఎఫ్రాయిము వారు కనానీయుల వర్తకుల వంటివారై అన్యాయపు త్రాసును వాడుక చేసేదరు, బాధపెట్టవలెనన్న కోరిక వారికి కలదు [8]-నేను ఐశ్వర్యవంతుడనైతిని, నాకు బహు ఆస్తి దొరికెను, నా కష్టార్జితములో దేనిని బట్టియు శిక్షకు తగిన పాపము నాలోనున్నట్టు ఎవరును కనుపరచలేరని ఎఫ్రాయిము అనుకొనుచున్నాడు.

దేవుడు వారిని అడిగినను ఇశ్రాయేలు పశ్చాత్తాపపడలేదు, అంతేగాక వారు దుర్మార్గము లోనే యున్నారు, 7వ వచనంలోని "వర్తకులు" అన్న పదం "కనాను" (*k^ena ^ani*), అన్న హెబ్రీ పదం యొక్క అనువారమై ఇది విరుద్ధార్థాన్నిస్తుంది, అనగా ఇది అవినీతిపరులైన వర్తకులను గురించి చెప్తుంది, ఈ పదాన్ని NRSV ఇలా అనువదిస్తుంది "అన్యాయపు త్రాసును కలిగియున్న వర్తకుడు."[9] ఇశ్రాయేలు వారు అన్యాయంగా, ఉంటే వర్తకులు.[10] అంతేగాక వారు తిరుగుబాటు దారులు, ధన్నాని ఆశించేవారు, స్వనీతి పరలు, తమలో పాపం లేదనేవారు. ఇది ఇశ్రాయేలీయులు పాపులని చెప్తుంది, వారు వారి ఆత్మీయస్థితి విషయమై ఎరిగియుండకపోవచ్చు లేదా వారి స్థితి విషయమై మోసగించబడియుండవచ్చు.

లివింగ్ బైబిలు ఇలా చెప్తుంది, "నా జనులు అన్యాయపు త్రాసును వాడుక చేయు దుర్మార్గపు వర్తకుల వంటివారు వారు మోసము చేయుటను ఇష్టపడతారు, నేను ఐశ్వర్యవంతుడనైతిని నాకు బహు ఆస్తి దొరికెను, అని ఎఫ్రాయిము అనుకొంటున్నాడు. అయితే ఐశ్వర్యము పాపమును కప్పిపుచ్చలేదు."

### దేశము యొక్క గతము మరియు భవిష్యత్తు (12:9-14)

> [9]అయితే ఐగుప్తు దేశములో నుండి మీరు వచ్చినది మొదలుకొని యెహోవానగు నేనే మీకు దేవుడను; నియామక దినములలో మీరు డేరాలలో కాపురమున్నట్లు నేనికను మిమ్మును డేరాలలో నివసింపజేతును. [10]ప్రవక్తలతో నేను మాటలాడియున్నాను, విస్తారమైన దర్శనములను నేనిచ్చియున్నాను, ఉపమానరీతిగా అనేక పర్యాయములు ప్రవక్తల ద్వారా మాటలాడియున్నాను.

ఇశ్రాయేలీయుల తండ్రియైన యాకోబుతో తన సంబంధం గురించి మాటలాడిన తరువాత, వారి పాపము విషయమై వారిని ఖండించిన తరువాత, వారిని ఐగుప్తునుండి విడిపించిన విషయాన్ని దేవుడు వారికి గుర్తు చేస్తున్నాడు, వారి పాపముల శిక్షావిధి లేదా స్థితి యందు దేవుడు ఆనందించడం లేదని వారు తెలుసుకోవాలని ఆయన అనుకుంటున్నాడు.

ఆయన ఐగుప్తు దేశములోనుండి వారు వచ్చినది మొదలుకొని (12:9), వారితో నిబంధన చేసినప్పటి నుండి వారికి దేవుడైయున్నాడు. దీనర్థము ఆయన వారిని ప్రేమించాడని మరియు వారిని శిక్షింప అర్హుడని, అంతేగాక వారి పాపము బట్టి తిరిగి అరణ్యములోకి పంపించుట ద్వారా ("దేరాలలో నివసించడం") ఆయన వారిని శిక్షిస్తున్నాడు. ఇది రాబోవు వారి చెరను సూచిస్తుంది, "నియామక దినములు" అనేది ఇశ్రాయేలీయులు దేరాలలో నున్న కాలము బట్టి చేసే "గుడారముల పండుగను" సూచిస్తుంది, ఆ దినమందు వారు చేయునట్లుగా, వారు దేరాలలో నివసిస్తారు అని ప్రవక్త చెప్తున్నాడు.

దేవుని ప్రజలకు దేవుడు తన "ప్రవక్తలు," "దర్శనములు," మరియు "ఉపమానముల" (12:10) ద్వారా తన చిత్తాన్ని తెలియ జేయచుండగా, వారి దోష విషయమై వారు తప్పించుకొనవీలులేదు. దీన్నే NJB ఇలా చెప్తుంది. "ఎన్నో దర్శనములు నేనిచ్చియున్నాను. ప్రవక్తల ద్వారా ఉపమానముల రీతిగా నేను మాటలాడియున్నాను."

"ఉపమానము" (*damah* నుండి వచ్చింది) అంటే "పోల్చడం, వంటిది" అది (KJVలో) "వంటిది" (కీర్తన 89:6), "సమానమైనది" (యెషయా 14:14), "సమానము" (యెషయా 40:25), "పోల్చదగినది" (పరమగీతములు 1:9), "ఉపమానములు" (హోషేయ 12:10) అని అనువదించబడింది. హబ్బర్డ్ ప్రకారం దీని నేపథ్యంలో దీనర్థం ఏమంటే "పోల్చి చెప్పడం లేదా మాదిరిని ముందు ఉంచడం." (చూడండి NAB.) అలాగే హోషెయ 12లో యాకోబును గురించిన ఉదాహరణను చెప్తూ ఇలాంటి ఉపమానములు ఎన్నో ఉన్నాయని అతడు చెప్తున్నాడు.[11]

ఇశ్రాయేలులో హోషేయ, ఆమోసు వంటిప్రవక్తలు దేవుని ప్రజలతో మాట్లడడం, వారిని ఖండించడం అన్న విషయాన్ని కొందరు సందేహించారని దేవుడు వారితో చెప్పిన మాటలు స్పష్టం చేస్తున్నాయి.[12]

> [11]నిజముగా గిలాదు చెడ్డది, అచ్చటివి వ్యర్థములు, గిల్గాలులో జనులు ఎడ్లను బలులగా అర్పింతురు, వారి బలిపీఠములు దున్నిన చేని గనిమల మీదనున్న రాళ్లకుప్పలవలె ఉన్నవి. [12]యాకోబు తప్పించుకొని సిరియా దేశములోనికి పోయెను, భార్య కావలెనని ఇశ్రాయేలు కొలువు చేసెను, భార్య కావలెనని అతడు గొర్రెలు కాచెను. [13]ఒక ప్రవక్త ద్వారా యెహోవా ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశములో నుండి రప్పించెను, ప్రవక్త ద్వారా వారిని కాపాడెను. [14]ఎఫ్రాయిము బహు ఘోరమైన కోపము పుట్టించెను గనుక అతనిని ఏలినవాడు అతడు చేసిన నరహత్యకై అతని మీద నేరము మోపును; అతడు వరలకు అవమానము కలుగజేసి నందుకై నేనతని నవమానపరతును.

ప్రజలు చెడుతనము విషయమై దోషులుగా ఉన్నారు; 12:11లో అడుగబడిన ప్రశ్నకు (ఇంగ్లీషు తర్జుమాలో ఇది ప్రశ్న రూపంలో ఉంది "గిలాదులో చెడుతనము ఉందా?") సమాధానం "అవును" అనే వస్తుంది, దుర్మార్గమునకు కేంద్రాలుగా ఉన్న రెండు ప్రదేశాలు – యొర్దానుకు తూర్పున ఉన్న గిలాదు మరియు పడమరన ఉన్న గిల్గాలు – ప్రాంతాలు శిక్షావిధికి,[13] నిర్ణయించబడ్డాయి, ఇవి ఆ ప్రజలనందరిని చూపిస్తున్నాయి. "గిలాదులోని దుర్మార్గము" దాన్ని "వ్యర్థముగా" చేస్తుంది (12:11). గిల్గాలులో ప్రజలు ఎడ్లను బలులుగా అర్పింతురు,[14] వారి అర్పణలు దేవునికి గాక వ్యర్థ దేవతలకే అర్పించేవారు వారి బలిపీఠములు దున్నిన చేని గనిమల మీదనున్న రాళ్ళ కుప్పల వలె ఉండేవి.[15] NIVలో ఇలా ఉంది – "వారి

బలిపీఠములు దున్నిన చేనిలోనే రాళ్ళ కుప్పల వలె ఉన్నాయి” అవి అసంఖ్యాకంగా మరియు వ్యర్థంగా ఉండేవి.[16]

12:12లో, యాకోబు మరోసారి ఉదాహరణగా వాడబడుతున్నాడు. ఇక్కడ “సిరియ దేశమునకు పారిపోయి” తన భార్యలైన లేయా రాహేలు నిమిత్తం పద్నాలుగేళ్ళు మందలను కాచిన సందర్భములో చెప్పబడుతున్నాడు (ఆదికాండము 29). ఇక్కడ యాకోబు ఉదాహరణ ఇయ్యబడుటకు కారణం అతడు సిరియా దేశమనకు పారిపోయిన విధంగానే, దేవుని ప్రజలు ఐగుప్తులో కాలం గడిపారన్నదే కావచ్చు. ఈ వాక్యం అష్షూరు చేత ఇశ్రాయేలు నాశనం చేయబడి చెరలోకి వెళ్ళనున్నారన్న విషయాన్ని తెలియజేస్తుంది. అయితే ఛార్లెస్ యల్. ఫీన్‌బర్గ్ ప్రకారం, యాకోబు అన్యదేశములో ఉండియు కష్టాన్ని ఓర్చుకుని దేవునియందు నమ్మకముగా ఉన్నందుకు అతడిక్కడ ఉదాహరణగా చెప్పబడ్డాడు.[17]

చివరిగా, యాకోబు సిరియా దేశమునకు పారిపోయి అక్కడ చేసిన పనిని ఇశ్రాయేలు “ఐగుప్తు నుండి”[18] ప్రవక్తయైన మోషే ద్వారా విడుదల పొందడముతో (12:13) హోషేయ పోల్చి చెప్తున్నాడు.[19] దేవుడు ఇశ్రయేలు జరిగించిన పనులు మరియు వారి కృతజ్ఞతా లేమిని గురించి అతడు చెప్తున్నాడు: ఎఫ్రాయిము (దేవునికి) బహు ఘోరమైన కోపము పుట్టించెను (12:14). ఇందుకు ప్రతిగా దేవుడు వారికిచ్చిన శిక్షను గురించి అతడు చెప్తున్నాడు: దేవుడు ఇశ్రాయేలు యొక్క “రక్తపరాధమును”[20] తీసివేయడు కాని “వారి నుండి వైరమును తీసివేస్తాడు.” ప్రజలకు సరియైన శిక్షను ఆయన విధిస్తాడు.

## అన్వయింపు
## హోషేయ 12

### గాలిని వెంటాడడం (12:1)

“ఎఫ్రాయిము గాలిని మేయుచున్నాడు, తూర్పు గాలిని వెంటాడుచున్నాడు” (12:1) అని హోషేయ చెప్తున్నాడు. అనగా వ్యర్థమైన సాంగత్యము, అన్యదేశాల సహాయాన్ని ఇశ్రాయేలు కోరుతుంది అన్నది ఇందులోని భావం అయ్యుండవచ్చు, ఇలా చేయడం ద్వారా వీరు వ్యర్థమైన ప్రయాసను పడుతున్నారు.

హోషేయ మాటలు ప్రసంగి గ్రంథ ప్రధాన ఉద్దేశానికి దగ్గరగా ఉన్నాయి. ఆ గ్రంథంలో మనుష్యులందరూ ధనాన్ని, సంతోషాన్ని సంపాదించుకునేందుంకు ఎంతో ప్రయాసపడుతున్నారని జ్ఞాని చెప్తున్నాడు, అవన్నియూ వ్యర్థమైనవని, “గాలికి ప్రయాసపడినట్లేనని చెప్తున్నాడు” (ప్రసంగి 1:17).

ఈ మాటలు ద్వారా మనం ఈ ప్రశ్నలు వేసుకోవాలి – “నేను గాలిని వెంటాడుతున్నానా? నిత్యత్వ విషయంలో నుండి చూస్తే నా సమయం, ప్రయాస అంతయూ దాన్ని సంపాదించుకునేందుకేనా?” చివరిలో అవసరమైనది ఇదే అని జ్ఞాని చెప్తున్నాడు, “దేవుని యందు భయ భక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను. మానవ కోటికి ఇదియే విధి” (ప్రసంగి 12:13; KJV). మనం ఈ లోకంలో క్రీస్తును గాకుండా మరిదేన్నయినా ప్రాముఖ్యమైన దానిగా ఎంచినట్లయితే మనం “గాలినే వెంటాడు తున్నట్లు” అలా అయితే మనం కూడా ఇశ్రాయేలు వలె చివరికి వ్యర్థులముగానే మిగిలిపోతాము,

అంత కంటే ఘోరంగా క్రీస్తుకు ప్రాధాన్య మియ్యనందుకు మనం శిక్షనొందుతాము (మత్తయి 6:33).

### అన్యాయపు త్రాసును వాడుక చేయు వర్తకులు (12:7)

హోషేయ యొక్క దినములలో ఇశ్రాయేలు ఎదుర్కొన్న మరో ప్రధాన పాపపు ఆరోపణ ఏమంటే "అన్యాయపు త్రాసును వాడుక చేయు వర్తకులను" దేశం ఆదరించింది. "అన్యాయపు త్రాసు" అంటే వ్యాపారులు తక్కువకు కొని ఎక్కువకు అమ్ముకునే విధంగా త్రాసును అక్రమ తూకంలో మార్చడం.

మోషే ధర్మశాస్త్రంలో దేవుడు అన్యాయపు వ్యాపారాన్ని ఖండించాడు (చూడండి లేవీయకాండము 19:35, 36). అలాగే "మోసగించవద్దు" (మార్కు 10:19) – అని యేసు క్రొత్తనిబంధనలో – క్రైస్తవులకు ఆజ్ఞాపించినప్పుడు క్రైస్తవ వ్యాపారులు తమ లాభం నిమిత్తం మోసం చేయకూడదని ఆయన సూచించాడు. నిజానికి, నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించుము (మత్తయి 22:39) ఇతరులు నీకేమి చేయవలెనని నీవు కోరుకుంటావో నీవు అది చేయి (మత్తయి 7:12) అన్న విషయాలు అన్యాయపు వర్తకమును నిషేధిస్తున్నాయి. క్రైస్తవులు తమ చేతులతో "మంచి పని" చేయుచు కష్టపడవలెను అని ఎఫెసీయులుకు 4:28 చెప్తుంది. "అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు" అని ప్రకటన 21:8 చెప్తుంది.

కాబట్టి క్రైస్తవ వర్తకులు ఎక్కువ మొత్తానికి తక్కువ తూకాన్ని ఇచ్చి మోసం చేస్తూ "అది కొనేవాడి తప్పు" అని తప్పించుకోకూడదు, లాభాలు అనేవి సూత్రముల కంటే ఎన్నడూ గొప్పవి కావు, క్రైస్తవులు తమ పనిలో నిజాయితీగా ఉంటే, ఇతరులు సంఘం, ప్రభువు యొద్దకు ఆకర్షింపబడతారు (చూడండి 1 పేతురు 2:12).

---

సూచనలు

[1]ఇది అషూరీయులు ఇశ్రాయేలీయులను చివరిగా నాశనము చేయుటకు దారి తీసింది. (Philip G. Camp, "Hosea," in *The Transforming Word: One–Volume Commentary on the Bible*, ed. Mark W. Hamilton [Abilene, Tex.: Abilene Christian University Press, 2009], 671.) [2]పాలిస్తీనాలోని తూర్పు గాలిని "భయంకరమైన వేడిగా ['sirocco'] ఉండి తన దారిలో నుండు ప్రతిదాన్ని తుడిచిపెట్టుకునేలా చేసే అరేబియా ఎడారిలో విసిరిని గాలిలా దాన్ని వివరిస్తున్నాడు" (Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea*, Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 558). [3]Homer Hailey ఇలా వ్రాస్తున్నాడు, "యెహోవాకు యూదాతో ఒక వ్యాజ్యెముంది. వారు చేసిన పాపమును బట్టి రెండు ప్రజలను ("యాకోబులో" యూదా, ఇశ్రాయేలు వారున్నారు) శిక్షించనున్నాడు" (Homer Hailey, *A Commentary on the Minor Prophets* [Grand Rapids, Mich.: Baker Book House, 1972], 176). [4]Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985), 216. [5]హోషేయ యాకోబును ఉదాహరణగా వాడుతున్నాడన్న విషయాన్ని వ్యాఖ్యాతలు అంగీకరించరు. (1) "దేవుని శక్తి గలిగిన" వానిగా ఉదాహరణగా యాకోబును హైలే వివరిస్తున్నాడు. (Hailey 176.) (2) ఎన్ని తప్పులు చేసినా, "తన జీవితంలో ఆత్మీయ ఆశీర్వాదాలను వెదకిన" మంచి ఉదాహరణగా వివరిస్తున్నాడు. (Charles L. Feinberg, *The Minor Prophets* [Chicago: Moody Press, 1990], 59.) (3) కొంతమంది యాకోబు, చెడు మాదిరిగా ఇయ్యబడ్డాడని చెప్తారు. అతని పేరు (అర్థం "మోసగాడు"; ఆది 27:36) అతని మోసపు పనులు ఇశ్రాయేలు దుర్మార్గతను సూచిస్తున్నాయి. ఒకవేళ ఇదే అయితే, ఈ వాక్యం అతని తప్పులను మన్నించి అతడ్ని దేవుడంగీకరించడమును చెప్తుంది కాబట్టి, ఇశ్రాయేలు మోసగాడయినా

ఇంకనూ ఆశ ఉంది: దేవుడు ఇశ్రాయేలును అంగీకరించినట్లే, ప్రజలు ఆయనవైపు తిరిగితే వారిని ఆయన అంగీకరిస్తాడు (12:6). [6]ఆ సంధర్భంలో దేవుడు యాకోబుతో అన్న మాటలు ఇశ్రాయేలునకు వర్తించే మాటలు "భూమి యొక్క వంశములన్నియు నీ మూలముగాను, నీ సంతానము మూలముగాను ఆశీర్వదింపబడును" మరియు "ఇదిగో నేను నీకు తోడైయుంది నీవు వెళ్ళు ప్రతిస్థలమందు నిన్ను కాపాడుచు ..." (ఆదికాండము 28:14, 15). [7]David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989), 206 నుండి ఈ మూడు ఆవశ్యకతలు తీసుకోబడ్డాయి. [8]ఈ రెండు వచనాలు మత్తయి 23:23లో యేసు మాటలకు పోల్చవచ్చు: "అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు పుదీనాలోను, సోపులోను జీలకఱ్ఱ లోను పదియవ వంతు చెల్లించి, ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును, కనికరమును, విశ్వాసమును విడచిపెట్టితిరి. వాటిని మానక వీటిని చేయవలసియుండెను." [9]పాత నిబంధనలో అన్యాయపు త్రాసు నిషేధించబడింది (చూడండి లేవీయకాండము 19:36; ద్వితీయోపదేశకాండము 25:13–15; ఆమోసు 8:5; మీకా 6:11; సామెతలు 11:1; 16:11; 20:23; యెహెజ్కేలు 45:10). [10]ఇశ్రాయేలులోని ధనికులు పేదలను అణచడం అనే పాప విషయంలో దోషులు. అంతేగాకుండా, దేశం విదేశి వ్యవహరాల విషయంలో దాని తప్పులకు హెచ్చరించేందుకు ఇది సూచించబడింది. Wood ఇలా వ్రాస్తున్నాడు, "ఇతర దేశాలతో ఆ సమయంలో ఇశ్రాయేలుకున్న వ్యవహారాలన్ని వ్యాపార సంబంధమైనవన్నియు మోసపూరితమైనవి" (Wood, 217).

[11]Hubbard, 208-12. [12]"ఒక వేళ దేవుడు ప్రవక్తల మాటల ఆధీకృతను వ్యతిరేకిస్తే (10–14 వచనము), హోషేయ యొక్క ప్రజలు దాన్ని ప్రశ్నించేవారు. అయితే దేవుడు ప్రవక్తల మాటలు, దర్శనాల వెనకే ఉన్నాడు" (Gene M. Tucker, "Hosea," in *Harper's Bible Commentary*, ed. James L. Mays [San Francisco: Harper & Row, 1988], 714). [13]రెండు ప్రాంతాలూ ఇదే గ్రంథంలో ఇదివరకే పాపాన్ని బట్టి ఖండించబడ్డాయి. గిలాదు నిమిత్తం 6:8లో; గిల్గాలు కోసం 4:15; 9:15 చూడండి. [14]ఈ బలుల విషయంలో Wood ఒక ఆసక్తికర విషయాన్ని చెప్తున్నాడు: "గిల్గాలులో ఎద్దుల బల్యర్పణ అనేది అందులోని పాపాన్ని చూపిస్తుంది. అటువంటి బలికి అది తప్పుడు ప్రదేశం (చూడండి 4:15; 9:15)" (Wood, 218). [15]చదును చేయబడిన పోలంలో వేయబడిన రాళ్ళవలన (అది సారవంతాన్ని కోల్పోయి) వ్యవసాయానికి రాకుండా ఉంటుంది. అవి చేతితో ఎత్తివేయబడిన కుప్ప. [16]మరో సాధ్యత ఏమంటే ఈ మాటలు అది భవిష్యత్తును సూచించేవి. ఒక వేళ అది అయితే, భవిష్యత్తులో గిల్గాలు పట్టణం దాని ఉన్నత స్థలములతో రాళ్ళ కుప్పగా మారి "భవిష్య తరాలకు" హెచ్చరికగా ఉంటుంది. (Allen R. Guenther, *Hosea, Amos*, Believers Church Bible Commentary [Scottdale, Pa.: Herald Press, 1998], 198.) [17]Feinberg, 62. [18]యాకోబు సిరియాలో ఉన్నట్లే, ఇశ్రాయేలు కూడ ఐగుప్తులో ఉందని, యాకోబు సిరియాను వదలిపెట్టినట్లు (ఇది హోషేయలో చెప్పబడలేదు) ఇశ్రాయేలు ఐగుప్తు నుండి విడిపించబడిందని, అలాగే యాకోబు సిరియాను విడిచి, కనానుకు వెళ్ళి ఆశీర్వాదింపబడినట్లు, ఇశ్రాయేలు కూడ తన విడుదల తర్వాత కనానులో ప్రవేశించిన తరువాత ఆశీర్వాదింపబడిందన్న విషయాన్ని ఇశ్రాయేలీయులు గ్రహించాలని ప్రవక్త ఇలా చెప్పియుండవచ్చు. ఏదిఏమైనా, ఇశ్రాయేలు విడుదల ఇశ్రాయేలుకు ఎప్పుడూ, శుభవార్తే! దేవుడు గతంలో తన పిల్లలను విమోచిస్తే ఆయన ఇప్పుడు, భవిష్యత్తులోనూ విడిపించగలడు. [19]"ఇశ్రాయేలును కాపాడిన" మోషే కూడ ప్రవక్తే. ఇక్కడ "ప్రవక్త" అనే పదం ప్రవక్త పని విషయమై వాడబడింది. దేవుడు ఇశ్రాయేలునకు ప్రవక్తలను పంపుతాడని, దేశం వారి మార్గ దర్శకములో ఉండాలని ధర్మశాస్త్రం చెప్తుంది. (చూడండి ద్వితీయోపదేశకాండము 18:9–22.) [20]"రక్తాపరాధము" అనేది ఒకరు మరోకరిని హత్య చేస్తే కలుగుతుంది; హతుని రక్తం చిందించుట చేత దోషి రక్తాపరాధి యవుతాడు. అప్పుడు అతడు ఆ దోష విషయమై శిక్షనొందువరకు అతనిపై రక్తాపరాధం ఉంటుంది. అనగా ఇశ్రాయేలు తన పాపముల నిమిత్తం చనిపోవాలి, వారి నాశనమునకు దారి తీయు ఆ అపరాధమును తీసివేయుటకు దేవుడు కల్పించుకోడు.